క్లుప్తంగా...

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మణికొండ: చెట్ల కొమ్మలను తొలగింపు కారణంగా సోమవారం పుప్పాలగూడ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఏఈ జ్ఞానేశ్వర్ తెలిపారు. అలకాపూర్ కాలనీలోని తుల్జారాం ఫీడర్ పరిధిలోని రోడ్డు నంబర్–23 నుంచి 30 వరకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, నార్సింగి మార్కెట్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని అలకాపూర్ రోడ్డు నెంబర్–13 నుంచి 22 వరకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామన్నారు.

కోకాపేట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో..

మణికొండ: కోకాపేట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్ల పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని ఏఈ సందీప్‌రెడ్డి తెలిపారు. బృంధావన్ కాలనీ, రాజపుష్ప పాలోమి, ఈఐపీఎల్ అపిల, ఆదిత్య విలేజ్, నమనా బోవెర్స్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలిపారు. శ్రీనగర్‌కాలనీ, ఇస్తానా ఊర్జిత విల్లాస్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు అంతరాయం ఉంటుందన్నారు. అలాగే లెజెండ్ చిమ్నీస్ విల్లాస్ ప్రాంతంలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

హిమాయత్‌సాగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో..

బండ్లగూడ: హిమాయత్‌సాగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్లలో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. మిలట్రీ–2 ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, పీఅండ్‌టీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 6 గంటల వరకు సన్‌సిటీ, మెపెల్ టౌన్, కీర్తిరిచ్‌మండ్ విల్లాస్, హైదర్ ఎన్‌క్లేవ్ తదితర ప్రాంతాల్లో మరమ్మతుల కారణంగా కోతలు విధిస్తున్నామన్నారు.

పోచమ్మ ఆలయ కమిటీ ఎన్నిక



శంషాబాద్: పోచమ్మ ఆలయ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా సెవెళ్ల సాయిరాంను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా సూరిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మాలి రాము, ఉపాధ్యక్షులుగా సుర్వీరాజు, ఆవుల కిరణ్, ఆంజనేయులు యాదవ్, శ్యామ్‌కుమార్, శ్రవణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా చంద్రగౌడ్, రవికుమార్, సత్యనారాయణ, శీలం కృష్ణ, కోశాధికారులుగా వివేక్‌గుప్తా, తోకల జ్ఞానేశ్వర్, సలహాదారులుగా ప్రేమ్‌రాజ్, గణేష్‌గుప్తా, చింతల నందకిశోర్, మురళీకృష్ణ, మల్లేష్, అజయ్, శ్రీకాంత్, మహేందర్, శీలం రవి,ప్రశాంత్, ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులను నియమించారు.

శాంతిభద్రతల పరిరక్షణ అందరి బాధ్యత




గోల్కొండ జోన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్‌తో మైత్రి కమిటీ సభ్యులు

గోల్కొండ: శాంతిభద్రతల పరిరక్షణ అందరి బాధ్యత అని గోల్కొండ జోన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు. ఆదివారం గోల్కొండ సర్కారీ ఆశీర్‌ఖానా వద్ద షియా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రార్థనలకు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి షియా ముస్లింలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఏసీపీ సయ్యద్ ఫయాజ్ ఆధ్వర్యంలో పోలీసులు గోల్కొండ కోట చౌరస్తా, రామ్‌దేవ్‌గూడ రోడ్డు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జియాగూడ: ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జియాగూడ బీఆర్ఎస్ అధ్యక్షుడు నరహరిచారి, కార్వాన్ అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు మంగి కిశోర్‌కుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం జియాగూడలోని బీఆర్ఎస్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో బీసీ మైనార్టీ బంధు, గృహలక్ష్మి సంక్షేమ పథకాలపై సమావేశం నిర్వహించారు. అనంతరం గృహలక్ష్మి దరఖాస్తు ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జియాగూడలో నిరుపేద కుటుంబాలు అధికంగా ఉన్నాయని వారికి సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు ఎంతో బాసటగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జడల మోహన్, నర్మద, సంగీత, ఉమేష్, కేశవ్, వెంకటేష్, నర్సింగ్‌రావు, సురేఖ, శాంత తదితరులు పాల్గొన్నారు.



గృహలక్ష్మి దరఖాస్తు ఫారాలను అందజేస్తున్న నరహరిచారి, కిశోర్‌కుమార్

ప్రజా సంక్షేమమే ధ్యేయం

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న అత్తాపూర్ బీజేఆర్ కమిటీ సభ్యులు



విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

అత్తాపూర్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. అత్తాపూర్ దళిత బస్తీ బాబూ జగ్జీవన్‌రామ్ కమిటీ గౌరవ అధ్యక్షుడు జాలిగం చిత్తారీ, అధ్యక్షుడు బాబురావు, ప్రధాన కార్యదర్శి మునిషల ఆధ్వర్యంలో మైలార్‌దేవ్‌పల్లిలోని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నివాసంలో అత్తాపూర్‌లో ఉన్న బీజేఆర్ భవనాన్ని ఆధునీకరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రాంతాలకు మతాలకు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నియోజకవర్గ పరిధిలోని ప్రతి కుటుంబానికి చేరవేసినట్లు ఈ సందర్భంగా తెలిపారు. షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి వంటి పథకాలు రాష్ట్రంలో అత్యధికంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. స్థానికంగా ఉన్న బీజేఆర్ భవనానికి కావాల్సిన నిర్మాణాలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభిస్తామని ప్రకాష్‌గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేఆర్ కమ్యూనిటీ ప్రతినిధులు జనార్దన్, శోభన్‌బాబు, రూకేష్, కృష్ణకాంత్, ఆనంద్, జైపాల్, అరవింద్, హేమంత్, జాలిగం నాని పాల్గొన్నారు.

యువత అన్ని రంగాల్లో సత్తాచాటాలి..

యువత అన్ని రంగాల్లో సత్తాచాటాలని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. అత్తాపూర్‌లో జరిగిన తైక్వాండో ప్రదర్శన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభకనబరిచిన అభ్యర్థులకు బహుమతులు, సర్టిఫికెట్లను ఆయన ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..తమకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించుకోవాలన్నారు. ఆత్మరక్షణకు తైక్వాండో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్‌రెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, అమరేందర్, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివాజీనగర్ అభివృద్ధికి కృషి చేయాలి



అధ్యక్షుడు రమేష్‌ను సన్మానిస్తున్న నరేష్

మణికొండ: శివాజీనగర్ కాలనీ అభివృద్ధికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యువజన సంఘం నూతన కమిటీ పూర్తి స్థాయిలో కృషి చేయాలని మణికొండ మాజీ సర్పంచ్ యాలాల నరేష్ అన్నారు. ఆదివారం సంఘం నూతన కార్యవర్గ కమిటీని ఆయన ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా కె.రమేష్, ఉపాధ్యక్షులుగా కె.రాజు, బి.నర్సింగరావు, కె.సంతోష్, కె.జయరాం, చైర్మన్‌గా కె.దేవేందర్, వైస్ చైర్మన్‌గా వై.కుమార్, ప్రధాన కార్యదర్శిగా టి. మహేందర్, సంయుక్త కార్యదర్శిగా పి. ప్రకాశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు కోశాధికారిగా డి. మహేష్, సంయుక్త కోశాధికారిగా జె.వినేష్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా వై.భాస్కర్, డి.రాజు, కమిటీ కార్యవర్గ సభ్యులుగా వై. శ్రీనివాస్, వై. ప్రవీణ్, కె.గోపాల్, వై.ధను, సలహాదారులుగా వై.నరేష్, టి.గోవింద్, కె.నర్సింగ్‌రావు, వై. రఘుపతి, వై.రాజు, కె.నర్సింహ, వై. మహేందర్‌ను ఎన్నుకున్నారు.

నేడు వట్టినాగులపల్లిలో ఎమ్మెల్యే పర్యటన

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు వట్టినాగులపల్లి, గౌలిదొడ్డిలలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ హాజరవుతున్నారని బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఆర్. నర్సింహ తెలిపారు. ఉదయం 11 గంటలకు రూ.45 లక్షలతో గౌలిదొడ్డిలో సీసీ రోడ్డు, రూ.55లక్షలతో మరో సీసీ రోడ్డు, రూ.38లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, వివేకానందనగర్ కాలనీలో రూ.60లక్షలతో సీసీ రోడ్డు, అదే కాలనీలో మరో సీసీ రోడ్డు రూ. 55లక్షలతో, వట్టినాగులపల్లిలో రూ.50లక్షలతో కమ్యూనిటీహాల్, రూ.27లక్షలతో లింగంబావి షెడ్ నిర్మాణం పనులను ఆయన ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సేవియర్స్ లుథెరన్ చర్చిలో 'మహిళా ఆదివారం'



రూపారెడ్డిని సన్మానిస్తున్న సేవియర్స్ చర్చి మహిళా సభ్యులు

మణికొండ: సేవియర్స్ లుథెరన్ చర్చిలో ఆదివారం మహిళల వారంగా జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఇవీలైన్ గ్రేస్ మాట్లాడుతూ.. సృష్టికి మూలం మహిళ అని, ఆమెను ప్రతి ఒక్కరూ గౌరవంగా చూసుకున్నపుడే ఆరోగ్యకర సమాజం నిర్మితం అవుతుందన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డిని సత్కరించారు. మహిళలందరినీ ఏకతాటిపైకి తెచ్చి పార్టీ విస్తరణకు రూపారెడ్డి తనవంతు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు మాధురి నటరాజ్, కార్యదర్శి ఈవెలిన్ గ్రేస్, కోశాధికారి ఝాన్సీ ఉదయ్, సభ్యులు అనూష డేవిడ్, మెర్సీరాజ్ పాల్గొన్నారు.

బెల్టు షాప్‌పై పోలీసుల దాడి

చాంద్రాయణగుట్ట: అక్రమంగా కొనసాగుతున్న బెల్టు షాప్‌పై ఫలక్‌నుమా పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర తెలిపిన వివరాల ప్రకారం..జంగమ్మెట్ రవీంద్రనాయక్ నగర్‌లో బుజ్జి(45) అనే మహిళ అక్రమంగా బెల్టు షాప్ నిర్వహిస్తున్నారన్న సమాచారం అందుకున్న పోలీసులు దాడులు నిర్వహించారు. ఆమెను అదుపులోకి తీసుకొని 43 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

భక్తిశ్రద్ధలతో అలంల ఊరేగింపు



మోతీదర్వాజ వద్ద అలంల ఊరేగింపు

గోల్కొండ: మొహర్రం నెల తర్వాత ఇస్లామిక్ కేలండర్ ప్రకారం సఫర్ నెలలో వివిధ ఆశిర్‌ఖానాలలో అలంలు కొలువుదీరుతాయి. ఆదివారం గోల్కొండ, టోలిచౌకి తదితర ప్రాంతాల్లో అలంలను ఊరేగించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో తెల్లవారుజాము 5 గంటల నుంచే వివిధ రకాల అలంకరణలతో అలంలను ఊరేగించారు. టోలిచౌకి చౌరస్తా వద్ద అలంల ఊరేగింపులో భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. అదే విధంగా గోల్కొండ బడాబజార్ నుంచి అలంల ఊరేగింపు ప్రారంభమైంది. బడాబజార్ నుంచి చోడా బజార్, మోతీ దర్వాజ వద్ద ఈ ఊరేగింపు ముగిసింది. ముస్లింలు అలంలకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అలంలకు దట్టీలు సమర్పించి తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు.

అశ్రునయనాలతో షియా ముస్లింల జూలా ప్రదర్శన

చార్మినార్: 68 రోజుల పాటు కొనసాగే మొహర్రం సంతాప దినాలలో భాగంగా షియా ముస్లింలు ఆదివారం అశ్రునయనాల నడుమ జూలా ప్రదర్శన నిర్వహించారు. కర్బలా యుద్ధ మైదానంలో 72 మందితో పాటు ఇమాం హుస్సేన్ ఆరు నెలల చిన్నారి వీర మరణం పొందడాన్ని నిరసిస్తూ షియా ముస్లింలు ఆదివారం పాతబస్తీ వీధుల్లో జూలాతో భారీ ప్రదర్శన నిర్వహించారు. దారిపొడవునా బ్లేడ్లు, కత్తులను ఎదపై బాదుకుంటూ మాతం నిర్వహించారు. ఆనాడు జరిగిన సంఘటనను నిరసిస్తూ రక్తాన్ని చిందించారు. నూర్‌ఖాన్‌బజార్‌లోని బాలొ ష్టబికేత్ నుంచి బయలు దేరిన జూలా ప్రదర్శన కోట్ల అలీజా ద్వారా దారుషిఫా వరకు కొనసాగింది. షియా ముస్లింల ప్రదర్శన సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని అవసరమైన మేరకు ట్రాఫిక్‌ను దారి మళ్లించారు. ఈ ప్రదర్శనలో మౌలానా సయ్యద్ వాహీదుద్దీన్ హైదర్ జాఫ్రీ ఖిబ్లా అక్బారీ,మీర్ హైదర్ అలీ జాఫ్రీ పాల్గొన్నారు.



పాతబస్తీ వీధుల్లో షియా ముస్లింల జూలా నిరసన ప్రదర్శన

ప్రత్యేక పూజలు

గోల్కొండ: టప్పా మైసమ్మ ఆలయంలో దేవాత మూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపన పూజల్లో భాగంగా ఆదివారం పూజా కార్యక్రమాలు జరిగాయి. ఉదయం 9 గంటలకు మండప దేవతా పూజా, మూలమంత్ర హోమం, చండీహోమం, విశేష ద్రవ్యములతో మహాస్వప్నం, హారతీ, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం 5 గంటలకు ఆవాహిత దేవతహోమం, ఛయాభివసం, ద్వాదశివాసములు తీర్థ ప్రసాద వితరణ జరిగాయి. కార్వాన్ బీజేపీ ఇన్‌చార్జి అమర్‌సింగ్ ఈ పూజా కార్యక్రమాలకు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.



పుప్పాలగూడలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

మణికొండ: మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదివారం పుప్పాలగూడ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎస్.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. దేశంలో సైన్స్, టెక్నాలజీ విప్లవానికి నాంది పలికిన నాయకుడు రాజీవ్‌గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, నాయకులు ముత్యాలు, శివారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పండ్ల పంపిణీ..

అత్తాపూర్: రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ధనుంజయ్ అన్నారు. రాజీవ్‌గాంధీ జయంతి కార్యక్రమాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన జయంతి సందర్భంగా నిరుపేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఓంప్రకాష్, సుధాకర్, శ్రీనివాస్, అరవింద్, వసంత్ పాల్గొన్నారు.

నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో..

మణికొండ: రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదివారం కాంగ్రెస్ పార్టీ నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు అశోక్‌యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ పాపిరెడ్డి, కౌన్సిలర్‌లు లక్ష్మీప్రవళిక కిరణ్, నరేష్, విజయ్‌బాబు, దుర్గేష్‌యాదవ్, నార్సింగి మాజీ సర్పంచ్ ప్రసన్నఅశోక్‌యాదవ్, నాయకులు యాదగిరి, వినోద్‌కుమార్, శ్రీనివాస్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నేతలు

రానున్నది బీజేపీ ప్రభుత్వమే



కర్ణాటక ఎమ్మెల్యే గోపాలయ్యను సన్మానిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి

రాజేంద్రనగర్: తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ రానున్న ఎన్నికల్లో అధికారం సాధించడం ఖాయమని మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్, జీహెచ్ఎంసీ కౌన్సిల్ విఫ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రవాస్ యోజనలో భాగంగా రానున్న ఎన్నికల నేపథ్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గానికి బీజేపీ హైకమాండ్ పంపించిన కర్ణాటక మాజీ మినిస్టర్, కర్ణాటక ఎమ్మెల్యే గోపాలయ్యకు ఘన స్వాగతం పలికారు. కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గోపాలయ్యను కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భవానీ కాలనీలో శంకరప్పా స్టేట్ ప్రెసిడెంట్, లింగాయత్ సమాజ్ స్టేట్ జనరల్ సెక్రటరీ అనిల్‌కుమార్ పటేల్, డాక్టర్ గురురాశిని కలిసి సన్మానించారు. మల్లేష్‌యాద్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, కొమురయ్య, మహేందర్ ముదిరాజ్, శాంత్‌కుమార్, మంజు, ఎస్.కె.శివ, ఎడ్లకడి రవి, జగన్‌మోహన్ పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రాజేంద్రనగర్: శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998–99లో 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. తమ గురువులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. చిన్ననాటి మధురమైన స్మృతులను గుర్తు చేసుకుంటూ 25 ఏళ్ల తర్వాత కలుసుకోని ఆనందగా గడిపారు. పూర్వ ఉపాధ్యాయులు తెలుగు మాస్టర్ నాగయ్య, లెక్కల మాస్టార్ సురేందర్‌రెడ్డి, ఇంగ్లిష్ టీచర్ ఉమాదేవి, సైన్స్ టీచర్ అరుణ, సోషల్ మాస్టార్ నర్సింహాచారిని ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు మహ్మద్ షఫీ, అడికే జనార్ధన్, వర్కాల చందు, పి.రవీందర్, ఎస్.సురేష్,బాబు, అశోక్, వి.ప్రవీణ్, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం



బ్లడ్‌బ్యాంకు ప్రారంభిస్తున్న డాక్టర్ రామరాజు, డాక్టర్ స్మిత

శంషాబాద్: రక్తదానంతో ప్రాణదానంతో సమానమని లిమ్స్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ రామరాజు అన్నారు. పట్టణంలోని తొండుపల్లి ప్రభవ ఎన్క్లేవ్‌లో జీవన్ రక్ష బ్లడ్ బ్యాంకు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువత రక్తదానం చేయాలని సూచించారు. రక్తదానంపై ప్రజల్లో ఉన్న అపోహ తొలగిపోవాలన్నారు. శంషాబాద్ పట్టణంలో మొట్టమొదటి సారిగా బ్లడ్ బ్యాంకును ప్రారంభించడం రోగులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్మిత, డాక్టర్ యశోధర, డాక్టర్ శ్యాంసుందర్, శంకర్‌రెడ్డి, గోవర్ధన్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



తూటా సమావేశంలో పాల్గొన్న వివిధ కళాశాలల అధ్యాపకులు

ఏజీవర్సిటీ: విశ్వవిద్యాలయాలలో ఉన్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (తూటా) నిరంతరం కృషి చేస్తుందని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ చీనా నాయక్ అన్నారు. ఆదివారం రాజేంద్రగనర్‌లోని కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో (తూటా) అధ్యక్షుడి అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రం నలుమూలల నుంచి ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న కళాశాలలో, పాలిటెక్నిక్ కళాశాలలు, కృషి విజ్ఞాన కేంద్రాలు, పరిశోధన స్థానాలలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ పాల్గొని తమకు ఉన్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా తూటా అధ్యక్షుడు మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయంలో విద్యా, పరిశోధన విస్తరణల ప్రధాన అంశంగా జరుగుతున్న అభివృద్ధిలో ప్రతి సభ్యుడి పాత్ర ఎంతో కీలకమని మన యూనివర్సిటీని దేశంలోనే అన్ని విశ్వవిద్యాలయ కంటే దీటుగా ముందుకు తీసుకెళ్లె సత్తా మన సభ్యులందరికీ ఉందని అన్నారు. సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ సురేష్‌కుమార్, ప్రశాంత్, లక్ష్మీనారాయణ, అనిత, పిడిగం సైదయ్య, వెంకటలక్ష్మి, పీత్రం గౌడ్, రాజాగౌడ్, జ్యోతి, వీనాజోషి, డాక్టర్ సాయి పాల్గొన్నారు.

జీవితానికి సంగీతం అవసరం



మ్యూజిక్ అకాడమీని ప్రారంభించి అతిథులు

మణికొండ: ఉరుకుల పరుగుల జీవితంలో సంగీతాన్ని ఓ భాగం చేసుకుంటే హాయిగా జీవించవచ్చని క్రైం బ్రాంచ్ జాయింట్ కమిషనర్ డాక్టర్ భూపాల్ గాజారావు, మణికొండ మున్సిపల్ కమిషనర్ ఫల్గుణ్‌కుమార్ అన్నారు. ఆదివారం కోకాపేట ఐసీఐసీఐ బ్యాంక్ లైన్‌లో ఈజ్రా మ్యూజిక్ అకాడమీని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంగీతం ఆస్వాదిస్తే మనసుకు ఎంతో ప్రశాంతత చేకూరుతుందని, ప్రతి ఒక్కరూ రోజూ గంట సమయం వారికి నచ్చిన సంగీతాన్ని వినాలన్నారు. కోకాపేటలో అన్ని రకాల వారు వచ్చి స్థిరపడుతున్నారని, సంగీతం అంటే ఇష్టం ఉండే వారు అనేక మంది ఉంటారని, అలాంటి వారికి సమీపంలోనే అకాడమీని ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ వ్యవస్థాపకులు సుజాన్నా ఈజ్రా, వివియాన్ ఈజ్రాతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

హనుమాన్‌నగర్ సమస్యలు పరిష్కరిస్తా



హనుమాన్‌నగర్‌లో పర్యటిస్తున్న మజ్లిస్ పార్టీ ఎమ్మెల్సీ మీర్జా రహమత్‌బేగ్

రాజేంద్రనగర్: హనుమాన్‌నగర్‌లోని సమస్యలను మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని మజ్లిస్ పార్టీ ఎమ్మెల్సీ మీర్జా రహమత్‌బేగ్ తెలిపారు. ఆదివారం డివిజన్ పార్టీ అధ్యక్షుడు షేక్ రియాజ్ ఆధ్వర్యంలో హనుమాన్‌నగర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగు దశాబ్దాలుగా కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బందిపడడం దురదృష్టకరమన్నారు. గ్రేటర్‌లోనే ఉన్నా ప్రజల ఇబ్బందులను ఏశాఖ పట్టించుకోకపోవడం సరైంది కాదన్నారు. స్థల విషయమై మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తో సమావేశం ఉందన్నారు. ఈ సమావేశంలో హనుమాన్‌నగర్ వాసుల స్థల విషయమై చర్చించి వారందరికి పట్టాలను అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. హనుమాన్‌నగర్‌లో రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు తదితర మౌలిక వసతుల కోసం అసదుద్దీన్ ఒవైసీకి సమస్యను వివరించి నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు ఆయన హనుమాన్‌నగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ పార్టీ నాయకులు నవాజ్, దశరథ్, వెంకటయ్య, షేక్ అహ్మద్, ఫైజల్‌ఖాన్, మహ్మద్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

పరుపుల దుకాణంలో అగ్నిప్రమాదం



మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

రాజేంద్రనగర్: మైలార్‌దేవ్‌పల్లి టాటానగర్ పారిశ్రామికవాడలోని ఓ పరుపుల తయారీ కేంద్రంలో ఆదివారం తెల్లవారుజామున షాట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలో గోదాములోని నాలుగు వైపుల మంటలు వ్యాపించడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అత్తాపూర్, బహదూర్‌పురా, లంగర్‌హౌజ్ ఫైర్ సిబ్బందిని ఘటన స్థలానికి రప్పించి రెండు గంటల పాటు శ్రమించి మంటలను ఆర్పారు. నగానికి చెందిన ఫయాం అనే వ్యక్తి ఈ పరుపుల తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నాడు. శనివారం రాత్రి గోదాముకు తాళం వేసి ఇంటికి వెళ్లాడు. తెల్లవారుజామున గోదాము నుంచి దట్టమైన పొగలు, మంటలు వస్తుండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. షాట్ సర్క్యూట్ కారణంగా ఈ ఘటన జరిగి ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనలో రూ.15 లక్షల ఆస్తినష్టం జరిగిందని బాధితులు వెల్లడించారు.